# చిట్టి కథ

- జెన్



## అత్తామామలు

'అంత దుర్మార్గుడితో
ఎన్నాళ్లుంటావ్?
విడాకులిచ్చేయ్'
సలహా ఇచ్చింది స్నేహితురాలు.
'కానీ, విడాకుల వల్ల
భర్తతో పాటు
అమ్మానాన్నల్లాంటి
అత్తామామల్నీ కోల్పోతాను.
అది నాకు ఇష్టం లేదు'
జవాబిచ్చిందామె.



## ఏడుపు

తల్లి శవం
కనిపిస్తున్నా
ఆ చిన్నారికి
ఏడుపు రావడం లేదు.
అమ్మ తనకు
అన్నీ నేర్పింది..
ఏడ్వటం తప్ప.



## పేరు

'చేతి మీద ఎవరి పేరు
వేయమంటారు?'
టాటూ ఆర్టిస్ట్
మాట పూర్తికాకముందే..
' నా పేరే'
జవాబిచ్చిందామె.
ఏదో ఒక రోజు
తన పేరు కూడా మర్చిపోతానని
ఆ అల్జీమర్స్ రోగి భయం.



## ఇంజెక్షన్

ఆ డాక్టరుకు
ఇంజెక్షన్ అంటే
భయం.
.. కూతురికి
వేస్తున్నప్పుడు!



## సుఖదుఃఖాలు

'విడాకులు ఎందుకు
మంజూరు చేయాలి?
అతను మీతో
ఏ సుఖాలూ
పంచుకోవడం లేదా?'
అడిగారు న్యాయమూర్తి.
'సుఖాలు వద్దు.
దుఃఖాలు
పంచుకున్నా
సంతోషించేదాన్ని'
ఏడుస్తూ చెప్పిందామె.